వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

జవహర్‌నగర్, ఫిబ్రవరి 14: వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమయ్యారు. ఈ ఘటనలు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నాయి. ఎస్‌హెచ్‌వో సీతారాం కథనం ప్రకారం... యాప్రాల్‌లోని జేజేనగర్‌కాలనీ నివాసం ఉండే సురేశ్‌కుమార్ కుమార్తె ఎస్తేర్ రాణి(18) ఇంటర్ మొదటి సంవత్సరం చదివి ఇంటి వద్దనే ఉంటుంది. బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని శ్రీరామ్‌నగర్‌కాలనీలో మస్కికర్ శ్రీనివాస్ మూర్తి, భార్య సవిత, కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నారు. శ్రీనివాస్‌మూర్తి(63) గతనెల 28న నిజామాబాద్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట 17, వంకాయ 13, బెండకాయ 45, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 23, కాకరకాయ 45, బీరకాయ 40, క్యాబేజి 21, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 18, దొండ 45, చిక్కుడు 45, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీరా 21, దోసకాయ 19, సోరకాయ 9, పొట్లకాయ (1) 15, కందగడ్డ 60, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, చింతకాయ 45, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 55, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 21, గుమ్మడికాయ 23, నిమ్మకాయలు(12) 40 నుంచి 45, మునగకాయ(1) 8 నుంచి 10, పచ్చిబఠాని 41, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 140, వెల్లుల్లి 360, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

ఘనంగా జగద్గిరిగుట్ట వేంకటేశ్వరస్వామి కల్యాణం

పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ జగన్, హన్మంతారెడ్డి, నేతలు

వేంకటేశ్వరుని కల్యాణోత్సవం

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి14: దేవాదాయ శాఖ పరిధిలోని జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఆలయ 53వ బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం కల్యాణోత్సవం వేడుకగా జరిపారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ సీనియర్‌నేత కొలను హన్మంతారెడ్డి, ఆలయ చైర్మన్ వేణుయాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. స్వామివారికి కార్పొరేటర్ జగన్ కుటుంబసభ్యులతో కిలోన్నర వెండి బహూకరించారు. పండితులు హోమం, ధ్వజారోహణం జరిపారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులైన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరునికి కల్యాణం నిర్వహించారు. పరిసర ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాలకు చెందిన భక్తులు పాల్గొని స్వామివారిని దర్శంచుకున్నారు. ఫ్రెండ్స్ యూత్, వాసవీకన్యకాపరమేశ్వరీ దేవస్థాన నేతృత్వంలో అన్నదానం జరిపారు. సీఐ క్రాంతి కుమార్, ఆలయ ఈవో కృష్ణమాచార్యులు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. కమిటీ సభ్యులు, నేతలు జైహింద్, కృష్ణగౌడ్, ప్రవీణ్‌కుమార్, పాపిరెడ్డి, సమ్మయ్య, అనిత, మహేశ్‌కుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ముగింపు వేడుకలో భాగంగా గురువారం సాయంత్రం గ్రామోత్సవంలో ఉత్సవ విగ్రహ పల్లకీసేవ, ఊరేగింపు నిర్వహిస్తారు.

వేడుకలకు హాజరైన భక్తులు

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, ఫిబ్రవరి 14: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, ప్రజలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ ప్రజాసమస్యల పరిష్కారానికి తాను చిత్తశుద్ధితో కృషిచేస్తున్నానని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ముగిసిన కట్టమైసమ్మ జాతర

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

దుండిగల్, ఫిబ్రవరి14: ఐదురోజుల క్రితం ప్రారంభమైన సూరారం కట్టమైసమ్మ తల్లి, రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమారాధన చేశారు. సుమారు 6వేల పైచిలుకు భక్తులలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్ల ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమ్మవార్ల కృపాకటాక్షంతో తమ పిల్లాపాపలు చల్లంగా వుండాలని భక్తులు వేడుకున్నారు. కార్యక్రమంలో అమ్మవార్ల భక్తులతో పాటు దేవస్థానం కమిటీ సభ్యులు, సూరారం విలేజ్ పురప్రముఖులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి14: ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిభందనలను అనుసరించి ప్రయాణాలను కొనసాగించాలని మేడ్చల్ జిల్లా రవాణా శాఖా అధికారి కిషన్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం పేట్ బషీరాబాద్‌లోని ఆర్‌టీఏ కార్యాలయంలో వాహనదారులకు రోడ్డుభద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్‌లైసెన్స్‌లను కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరించి వాహానాలను నడిపించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న మేడ్చల్ డీటీఓ కిషన్

వైభవంగా వార్షికోత్సవం

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి 19 వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా స్వామి వార్ల కల్యాణ మహోత్సవం బుధవారం నిర్వహించారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు దంపతులు ఈ వేడుకలలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజాకాదిలను నిర్వహించారు. పట్టువస్త్రాలను సమర్పించారు.

- మియాపూర్, ఫిబ్రవరి 14

రోడ్డు ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్

కేపీహెచ్‌బీ కాలనీ మీసేవ రోడ్డులో చిరు వ్యాపారులకు సూచనలిస్తున్న సీఐ వెంకట్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 14 : కేపీహెచ్‌బీ కాలనీ మీసేవ రోడ్డులో రోడ్డు ఆక్రమణలపై ట్రాఫిక్ అధికారులు ప్రత్యేక దృష్టిని సారించినట్లు ట్రాఫిక్ సీఐ వెంకట్ తెలిపారు. బుధవారం మీసేవ రోడ్డులో ఇరువైపుల రోడ్డును ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్లు, చికెన్ పకోడి సెంటర్లు, ఇతర దుకాణాలతో రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసేవ రోడ్డులో, ఫుడ్ కోర్టులు ఇతర చిరు వ్యాపారుల దుకాణాల ఎదుట వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల ఆ మార్గంలో తరచుగా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ప్రజలనుంచి ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రత్యేక దృష్టిని సారించినట్లు తెలిపారు. చిరు వ్యాపారులు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

కేపీహెచ్‌బీ కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పనుల శంకుస్థాపనలో కార్పొరేటర్ శిరీషాబాబూరావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 14 : డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు కార్పొరేటర్ శిరీషా బాబూరావు అన్నారు. బుధవారం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్‌స్టాప్, పరిసర ప్రాంతాల్లో రూ.12.50 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ కాలనీలో పురాతన కాలంనాటి డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థను ఆధునీకరించే దిశగా పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జల మండలి మేనేజర్లు వైష్ణవి, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బాబూరావు, స్థానిక నేతలు పవన్‌కుమార్, రంగమోహన్, ధనలక్ష్మి, సుశీల్ తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆల్విన్ కాలనీ డివిజన్ క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ నూతన కమిటీ బుధవారం ఎన్నికైంది. నూతన కమిటీ ప్రతినిధులు, ఎమ్మెల్యే గాంధీ, ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ప్రతినిధులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ప్రతినిధులు ఇస్రాయిల్, రాజు, శామ్యూల్, సత్యరాజు, రాజు, గోపి, నాగభూషణం, దేవదాస్ పాల్గొన్నారు.

- మియాపూర్, ఫిబ్రవరి 14

రాంకీ పవర్ ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వద్దు

దుండిగల్ తండా-2 వాసుల ఆందోళన

దుండిగల్, ఫిబ్రవరి 14: దుండిగల్ తండా-2 సమీపంలో ఏర్పాటు చేయనున్న రాంకీ పవర్ ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వవద్దంటూ పలువురు తండావాసులు బుధవారం రాంకీ వేస్ట్‌మేనేజ్ మెంట్ ప్లాంట్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాంకీ వేస్ట్‌మేనేజ్‌మెంట్ ప్లాంట్ కారణంగా తమ తండాల పరిసర ప్రాంతాలలోని గాలి కలుషితమయ్యిందన్నారు. రాత్రిపూట ప్లాంట్‌నుంచి పెద్ద శబ్దాలు వస్తుండటంతో తమకు కంటిమీద కునుకులేకుండా పోతున్నదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మళ్లీ కొత్తగా పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తే తామెల బతుకాలని ఆవేదన వ్యక్తం చేశారు. రాంకీ పవర్‌ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వవద్దని, ఒక వేళ తమ డిమాండ్‌ను పెడచెవిన పెడితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమంలో పలువురు తండా-2 వాసులు పాల్గొన్నారు.

రాంకీ వేస్ట్‌మేనేజ్‌మెంట్ ప్లాంట్ ముందు ఆందోళన చేస్తున్న దుండిగల్ తండా-2 వాసులు

కూలి పని కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యం

పీర్జాదిగూడ: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం....వరంగల్ జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన జున్ను దయాకర్ (43) కూలి పని చేస్తుంటాడు. కూలి పని నిమిత్తం ఈనెల 7న బోడుప్పల్ కార్పొరేషన్ రాజీవ్‌నగర్ కాలనీలో ఉంటున్న తెలిసిన వాళ్ల ఇంటికి వచ్చి మరుసటి 8వ తేదీన ఉదయం పని కోసం వెళ్లి తిరిగి రాలేదు. అతని ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విగ్రహ ప్రతిష్ఠ వేడుకలో కార్పొరేటర్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 14 : గ్రామదేవతల చల్లని చూపుతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని పూజలు చేసినట్లు కార్పొరేటర్ శిరీషాబాబూరావు అన్నారు. బుధవారం బాలాజీనగర్ డివిజన్‌లోని మూసాపేట దోబీఘాట్ వద్ద ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠ, ఎల్లమ్మ ఆలయ పునఃనిర్మాణం పనుల పూజలో కార్పొరేటర్ శిరీషాబాబూరావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామదేవతల ఆలయాలను అభివృద్ధి చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, ఆలయ కమిటీ సభ్యులున్నారు.

మూసాపేట దోబీఘాట్ వద్ద ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో కార్పొరేటర్ శిరీషాబాబూరావు, ఆలయ కమిటీ సభ్యులు

సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆహ్వానం

దుండిగల్,ఫిబ్రవరి14: గురువారం జరుగనున్న సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొనాలంటూ నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను బుధవారం హిల్ కౌంటీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు సేలావాల్ బంజారా సేవాసంఘం కమిటీ సభ్యులు. మేయర్ దంపతులను కలిసిన వారిలో 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీనాయక్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రామలునాయక్, కమిటీ సభ్యులు రాంచందర్‌నాయక్, రవినాయక్, గోపాల్‌నాయక్, రవినాయక్, పాండునాయక్, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

మేయర్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను కలిసిన బంజారా సేవాసంఘం కమిటీ సభ్యులు

నిజాంపేట్ కేటీఆర్ కాలనీ పార్కులో వసతులు ఏర్పాటు

దుండిగల్,ఫిబ్రవరి14: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ), 11వ డివిజన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ పార్కులో గ్రోబ్ మిషన్‌టూల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జేఎల్.నాయుడు తన సొంతడబ్బులు రూ.12.50లక్షలతో ఏర్పాటు చేసిన కేఫెట్రియా, లేడీస్ వాష్‌రూం లను బుధవారం నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వాకలపూడి రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ వాకలపూడి రవి కిరణ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జేఎల్ నాయుడు, కేకే, చౌదరీతో పాటు కేటీఆర్ కాలనీ సంక్షేమసంఘం రామకృష్ణ, సతీష్‌నాయుడు, వైజయంతి, వర్మ, నాగేశ్వర్‌రావు, రామ్మోహన్, సుధాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కేఫేట్రియాను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రవికిరణ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్ తదితరులు

చదువుల తల్లికి ప్రత్యేక పూజలు

నలగండ్లలోని అపర్ణ గ్రాండే గేటెడ్ కమ్యూనిటీస్‌లో వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాలనీవాసులు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14: వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నలగండ్లలోని అపర్ణ గ్రాండే గేటెడ్ కమ్యూనిటీస్‌లో చిన్నారులకు బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం వసంత పంచమి సందర్భంగా కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెహరా, శ్రీనివాస్ రాజు, బ్రహ్మానందం, మిలన్, నాయుడు, ప్రియాంక, రూబీ, జూలీ, శాంతను లాహిరి, రీటా తదితర కాలనీవాసులు, చిన్నారులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం..

మియాపూర్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

మియాపూర్, ఫిబ్రవరి 14 : మతం మైలేజీని పొందటమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఎంసీపీఐ(యు)అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పేర్కొన్నారు. మైనార్టీ వర్గాలకు రక్షణ లేదని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) నాయకుడు తాండ్రకుమార్ ద్వితీయ వర్ధంతి మియాపూర్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. స్తూపం నుంచి ఎంఏనగర్ వరకు పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, మైదం శెట్టి రమేశ్, నాగరాజు, వనం సుధాకర్, వస్కుల మట్టయ్య, కుమార స్వామి, రమేశ్, రవి, మల్లేశ్, అనీల్‌కుమార్, భాగ్యమ్మ, కళావతి, మురళి, శ్రీనివాస్, బాబూరావు, సైదక్క, జబ్బార్, దశరథ్, రాగసుధా, సావిత్రి, దానయ్య, రాంబాబు, నర్సింహ, లావణ్య, లక్ష్మి, శివానీ, సుల్తానా బేగం, రవి, చందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

అల్లాపూర్,ఫిబ్రవరి14: స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని అల్లపూర్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్‌లో తాగునీరు కలుషితం అవుందని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ సబీహాబేగం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు కార్పొరేటర్ సఫ్దార్‌నగర్‌లో పర్యటించి నీటిని పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులను ఆదేశించారు.

స్థానికులతో మాట్లాతున్న కార్పొరేటర్ సబీహాబేగం

గండిమైసమ్మ-బౌరంపేట్ రోడ్డులో స్తంభించిన ట్రాఫిక్..

దుండిగల్,ఫిబ్రవరి14: గండిమైసమ్మ-బౌరంపేట్ రోడ్డులో బుధవారం సాయంత్రం తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. సుమారు రెండు, మూడు గంటల పాటు వాహనదారులు ట్రాఫిక్‌లో ఇరక్కుని నరకయాతన పడ్డారు. ఈ రహదారిలో ఉదయం, సాయంత్రం విపరీతమైన రద్దీ ఉంటుంది. చుట్టుపక్కల పలు విద్యాసంస్థలు ఉండటంతో పాటు మేడ్చల్, నర్సాపూర్, మియాపూర్‌వైపు సైతం విద్యాసంస్థలు ఉన్నాయి. దీంతో ఆయా విద్యాసంస్థలకు చెందిన బస్సులు పెద్దసంఖ్యలో రాకపోకలు కొనసాగిస్తుంటాయి. దీంతో సహజంగానే ఈ రోడ్డు ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. అయితే బుధవారం సాయంత్రం మాత్రం ఒక్కసారిగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

గండిమైసమ్మ-బౌరంపేట్ రోడ్డులో బుధవారం సాయంత్రం స్తంభించిన ట్రాఫిక్